# మహావీర్ ఆత్మల ఆత్మిక వ్యాయామం ...... 4-12-72

ఈ సమయంలో అందరు ఎక్కడ కూర్చున్నారు? సాకార ప్రపంచంలో కూర్చున్నారా లేక ఆకారి ప్రపంచంలో కూర్చున్నారా? ఆకారి ప్రపంచంలో ఈ సాకారి ప్రపంచం యొక్క ఆకర్షణకు అతీతంగా స్వయాన్ని అనుభవం చేసుకుంటున్నారా? లేక ఆకారి రూపంలో స్థితులై ఉన్నప్పటికీ సాకారి ప్రపంచం యొక్క ఏదోక ఆకర్షణ మిమ్మల్ని ఆకర్షితం చేయటంలేదు కదా? సాకార ప్రంపంచం యొక్క రకరకాలైన ఆకర్షణలకు ఒక్క సెకనులో స్వయాన్ని అతీతంగా బాబాకి ప్రియంగా చేసుకోగలుగుతున్నారా? కర్మ చేస్తూ కర్మబంధనాలకు అతీతంగా కర్మ బంధన యుక్తికి అతీతంగా కర్మబంధనముక్తి స్థితిలో స్వయాన్ని అనుభవం చేసుకుంటున్నారా? ఇప్పుడు మీరు ఆత్మిక మహావీరులు, మహావీరిణీలు శరీరానికి అతీతంగా అశరీరీ, ఆత్మాభిమాని అవ్వండి, బంధనముక్తులుగా, యోగయుక్తులుగా అవ్వండి అని సలహా లభిస్తే ఒక సెకనులో స్థితులు కాగలుగుతున్నారా? ఎలా అయితే హఠయోగులు ఎంత సమయం కావాలంటే అంత సమయం శ్వాసను ఆపగలుగుతున్నారు. మీరు సహజయోగులు, స్వతహాయోగులు, సదా యోగులు,కర్మయోగులు,శ్రేష్టయోగులు మీ సంకల్పాన్ని,శ్వాసను ప్రాణేశ్వరుడైన బాబా జ్ఞానం ఆధారంగా ఏ సంకల్పమో, ఎలాంటి సంకల్పమో ఎంత సమయం చేయాలనుకుంటున్నారో అంత సమయం ఆ సంకల్పంలో స్థితులవ్వగలుగుతున్నారా? ఇప్పుడిప్పుడే శుద్ధ సంకల్పంలో రమణ చేయటం, ఇప్పుడిప్పుడే ఒకే సంకల్పంలో స్థితులవ్వటం ఈ అభ్యాసం సహజంగా చేయగలుగుతున్నారా? స్థూలంగా నడుస్తూ, నడుస్తూ స్వయాన్ని ఎక్కడ కావాలంటే అక్కడ


Created by Universal Document Converter

ఆపగలుగుతున్నారు. అచంచల, అఢోల్ స్థితి యొక్క మహిమ ఏదైతే ఉందో అది ఎవరి మహిమ? మీరు మహావీర్, మహావీరిణి శ్రేష్టాత్మలు కదా! శ్రీమతం తప్ప ఇతర అన్ని మతాలు సమాప్తి అయిపోయాయి కదా! ఇక ఇతర ఏ మతాలు యుద్ధం చేయటంలేదు కదా? మన్మతం కూడా యుద్ధం చేయకూడదు. శాస్త్రవాదుల మతాలు, గురువుల మతాలు, కలియుగీ సంబంధీకుల మతాలు ఇవైతే సమాప్తి అయిపోయాయి కానీ మన్మతం అంటే మీ అల్ప ఆత్మ యొక్క సంస్కారాల అనుసారంగా ఏదైతే సంకల్పం వస్తుందో మరియు ఆ సంకల్పాన్ని వాణీ మరియు కర్మ వరకు కూడా తీసుకువస్తున్నారు అంటే అటువంటి వారిని ఏమంటారు? దీనిని శ్రీమతం అంటారా? లేదా వ్యర్ధ సంకల్పాల ఉత్పత్తిని శ్రీమతం అంటారా? శ్రీమతంపై నడిచేవారు ఒక సంకల్పం కూడా మన్మతం లేదా ఆత్మల మతం లేదా పరమతం ప్రకారం చేయరు. స్థితి యొక్క వేగం తీవ్రంగా లేని కారణంగా ఎంతో కొంత శ్రీమతంలో మన్మతం లేదా పరమతం కలిసిపోతుంది. ఎలా స్థూలమైన కారు నడిపేటప్పుడు కూడా పెట్రోల్‌లో ఒకవేళ కొద్దిగా అయినా మురికి కలిస్తే స్వచ్ఛం అవ్వదు కారు వేగంగా వెళ్ళదు. ఎక్కడా కల్తీ లేదు కదా? అని పరిశీలన చేసుకోండి మరియు చేయించుకోండి. ఈ కల్తీ సిద్ధంగా ఉండనివ్వదు అలజడి అవుతూ ఉంటుంది. శ్రేష్టాత్మలు, పదమాపద భాగ్యశాలి ఆత్మలు ఒక అడుగు కూడా కోట్ల సంపాదన లేకుండా పోగొట్టుకోరు. ఆత్మిక వ్యాయామం వస్తుంది కదా! ఇప్పుడిప్పుడే నిరాకారి, ఇప్పుడిప్పుడే ఆకారి, ఇప్పుడిప్పుడే సాకార కర్మయోగి అవ్వాలి. ఆలస్యం చేయకూడదు. ఎలా అయితే సాకార రూపం మీదో అలాగే నిరాకారి, ఆకారి రూపం కూడా మీదే కదా! మీ వస్తువుని మీరు సొంతం చేసుకోవటంలో ఆలస్యం ఎందుకు? పరాయి వస్తువుని మీదిగా చేసుకోవటంలో సమయం పడుతుంది. ఆలోచన వస్తుంది కానీ ఇదైతే మీ అసలైన స్వరూపం. ఎలా అయితే స్థూలవస్త్రాన్ని కర్తవ్య ప్రమాణంగా ధారణ చేస్తున్నారో అలాగే ఈ సాకార రూపీ దేహరూపి వస్త్రాన్ని కర్తవ్యం ప్రమాణంగా ధారణ చేయాలి మరియు అతీతం అయిపోవాలి. కానీ ఒకవేళ స్థూల వస్త్రం కూడా బిగువుగా ఉంటే సహజంగా తీయలేరు అలాగే ఆత్మ యొక్క ఈ దేహ రూపీ వస్త్రం దేహంతో, దేహ ప్రపంచంతో, మాయా ఆకర్షణలో బిగువుగా అంటే తగుల్కొని ఉంటే సరళంగా తీయలేరు అంటే సహజంగా అతీతంగా కాలేరు. సమయం పడుతుంది, అలసట వస్తుంది. ఏదైనా కార్యం ఎప్పుడైనా సంభవం కాకపోతే అలసట లేదా అలజడి అయిపోతారు. అలజడిగా ఉన్నవారు ఎప్పుడు ఒక స్థానంలో స్థిరంగా ఉండలేరు. ఈ భక్తి యొక్క భ్రమించటం కూడా ఎందుకు ప్రారంభం అయ్యింది? ఆత్మ ఈ శరీర రూపి వస్త్రాన్ని ధారణ చేయటం మరియు అతీతం అవ్వటంలో అసమర్ధం అయ్యిందో అప్పుడే ప్రారంభం అయ్యింది. ఈ దేహాభిమానం తనవైపు ఆకర్షించింది అప్పుడు అలజడి అయ్యి భ్రమించటం ప్రారంభించారు కానీ ఇప్పుడు శ్రేష్టాత్మలైన మీరు ఈ శరీర ఆకర్షణకు అతీతంగా ఒక్క సెకనులో కాగలుగుతున్నారా? ఈ అభ్యాసం ఉందా? అభ్యాసం యొక్క పరీక్షా సమయం ఏమి ఉంటుంది? కర్మభోగం వేగంగా ఉన్నప్పుడు, కర్మేంద్రియాలు పూర్తిగా కర్మబోగానికి వశమై తమ వైపు ఆకర్షితం చేసుకున్నప్పుడు చాలా బాధగా అనిపిస్తుంది. చాలా బాధగా ఉంది అందువలనే కొద్దిగా మర్చిపోయాము అంటారు కదా! ఇప్పుడు కర్మభోగం యొక్క తీవ్ర యుద్ధం జరిగే సమయం. అటువంటి సమయంలో కర్మభోగాన్ని, కర్మయోగంలోకి పరివర్తన చేసుకునేవారు, సాక్షి అయ్యి కర్మభోగాన్ని అనుభవించేవారినే అష్టరత్నాలు అంటారు. వారు ఆ


Created by Universal Document Converter

సమయంలో విజయీ అయ్యి చూపిస్తారు. ఎందుకంటే అష్టరత్నాలలో అష్టశక్తులు సదా స్థిరంగా ఉంటాయి. అటువంటి అష్టరత్నాలే భక్తులకు అల్పకాలిక శక్తుల వరదానం ఇచ్చే ఇష్టదేవతగా అవుతారు. ఇలా అష్ట భుజధారి అంటే అష్టశక్తి సంపన్న శక్తిరూప మహావీర్, మహావీరిణీలకు, ఒక సెకనులో సంకల్పాలను అదుపు చేసేకునే సర్వ శ్రేష్టాత్మలకు, సర్వాత్మలకు బాబా యొక్క పరిచయాన్ని ఇచ్చే ఆత్మలకు, తప్పిపోయిన ఆత్మలను బాబాతో కలయిక జరిపేవారికి, దాహంతో ఉన్న ఆత్మలను సదాకాలికంగా తృప్తి చేసే ఆత్మలకు బంధనముక్త, యోగయుక్త, యుక్తీయుక్త, జీవన్ముక్తి ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

మేళా అంటే కలయిక, ఇక్కడ అంతిమ మేళా ఏమి ఉంటుంది? సంగమయుగం యొక్క విషయం  చెప్పండి. ఎప్పుడైతే మొదట మేళా జరుగుతుందో అప్పుడే కార్మతీతస్థితి కూడా ఉంటుంది. బాబా యొక్క సంస్కారాలు, బాబా గుణాలు, బాబా కర్తవ్యం యొక్క వేగం, బాబా యొక్క అవ్యక్త,  నిరాకారి స్థితి - అన్నింటిలో సమానత యొక్క మేళా జరుగుతుంది. ఎప్పుడైతే ఆత్మలు బాబా సమానత అనే మేళా జరుపుకుంటారో అప్పుడే జయ జయకారాలు వస్తాయి. వినాశనం కూడా సమీపంగా వస్తుంది. బాబా సమానతయే వినాశనాన్ని సమీపంగా తీసుకువస్తుంది. ఇలా ఈ మేళా జరిగిన తర్వాత ఏమౌతుంది? అతి శాంతి. ఇలా ఆత్మలు కూడా మేళా జరుపుకుంటారు తర్వాత అందరు వానప్రస్థ స్థితిలోకి వెళ్ళిపోతారు. వానప్రస్థ స్థితి అనండి లేదా కర్మాతీతస్థితి అనండి కానీ మొదట ఈ మేళా జరుగుతుంది.